ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 10 | మార్చి | 2025 | పేజీలు: 4

## ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు



4

## అనుమతులు లేకుండా
# యథేచ్ఛగా ఇటుక బట్టీలు

చెరువు, కుంటల నుంచి మట్టి తరలింపు
బాలకార్మికులతో పని చేయిస్తున్న వైనం

2



## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో
# మొత్తం (2274) కేసులు పరిష్కరించబడినాయి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 9.** జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా కామారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు (257), డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవి యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు (1797). ఈపెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన, తదితర పెట్టి కేసులు (220). మొత్తం కేసులు (2274) పరిష్కరించబడినాయి. జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయన్నారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



## బ్రహ్మోత్సవాలలో చివరి రోజు
# స్వామి వారికి పుష్కర స్నానం!



2

## నాటి కంటే నేడే
# అవినీతి పెరిగిందా?

రెవిన్యూ వ్యవస్థ రద్దుతో రైతులకు తీవ్ర ఇబ్బందులు
అధికారుల అవినీతి నిరోధించాల్సింది పోయి... వ్యవస్థనే తుడిచిపెట్టేశారా?



3



## నీలా వాగు ఖజానా కుంటను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

**రెంజల్, మార్చ్ 09(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని నీల గ్రామంలో గల వాగు, ఖజానా కుంటను తాసిల్దార్ శ్రవణ్ కుమార్ ఆకస్మికంగా శనివారం రోజున రాత్రి సమయంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా అనుమతి లేకుండా ఖజానా కుంట నుండి మొరము తవ్వకాలు జరిపి అక్రమంగా తరలిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాయల సుభాష్ చంద్రబోస్ సంతాప సభ

**రెంజల్, మార్చ్ 09(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని బోర్గం గ్రామంలో ఆదివారం రోజున కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ మన దేశానికి ఎన్నో సేవలు అందించారని అలాగే ఆయన రెండు తెలుగు రాష్ట్రాలను ముందుండి నడిపిన వ్యక్తి అని మరియు రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా అలాగే కేంద్ర కమిటీ నాయకుడిగా పనిచేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్, నాగన్న, నసీర్, పెద్దులు,సంతోష్, లక్ష్మణ్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇటుక బట్టీలు




**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 09** పెద్ద కొడపగల్ మండలం ఇతర గ్రామాలలో అనుమతులు లేకుండా కొందరు ఇటుక బట్టిలను ఏర్పాటు చేశారు. జగనాథ్ పల్లి శివార్ లో ప్రధాన రహదారి వెంట ఒకే చోట అనేక ఇటుక బట్టీలు ఉండడంతో వీటి నుండి వెలువడే దుమ్ము, ధూళి, పోగ, వాయు కాలుష్యము పెరిగి పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారికి, గ్రామాలకు కనీసం 800మీటర్ల దూరంతో పాటు, రెండు ఇటుక బట్టీల మధ్య కనీసం కిలోమీటర్ దూరం ఉండాలని కేంద్ర పర్యావరణ శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నిబంధనలకు విరుద్ధంగా ఇవి వెళ్తాయి. కొందరు ప్రధాన రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేయడంతో పొగ దుమ్ము వల్ల పలువురు ద్విచక్ర వాహనాదారులు అదుపుతప్పి కింద పడినట్టు సంఘటనలు ఎన్నో ఉన్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి ఇటుక బట్టీలను ప్రధాన రహదారికి దూరంగా ఏర్పాటు చేయించి ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేయాలని వాహనాధాలు, రైతులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా చెట్ల నరికి వేయడం ఇటికలను కాల్చేందుకు అవసరమయ్యే కలపా కోసం గ్రామాల్లో కొందరు అనుమతి తీసుకోకుండా చెట్లను నరికి వేస్తున్నారు. అక్రమంగా కలపను సమీపంలోని ఇటుక బట్టిలకు తరలిస్తున్నారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి హరితహారంలో భాగంగా మొక్కలు నాటిస్తూ పచ్చదనం, అటవీ శాతం పెంచేందుకు కృషి చేస్తుంటే అక్రమార్కుల చర్యలతో పొలాల గట్ల వద్ద అటవీ ప్రాంతాల్లోని పెద్ద చెట్లు నరికివేతకు గురవుతున్నాయి. ఇటుక బట్టీలకు టన్నుల కొద్ది కలపను వినియోగిస్తున్నారు. చెట్లను నరికివేతను అరికట్టవలసిన అటవీశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు అక్కడ పనిచేసే కార్మికులకు మరుగుదొడ్లు తాగునీరు వసతి సౌకర్యాలు కల్పించడం లేదు. గ్రామ పంచాయతీలకు చెల్లించవలసిన రాయితీకి ఎగనామానం పెడుతూ నిర్వాహకులు యదేచ్ఛగా ఇటుక బట్టీలు కొనసాగిస్తున్నారు. ఇందుకు చెరువులు, కుంటాల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. చాలా వరకు అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.మండలంలోని దాదాపుగా 20కి పైగానే ఇటుక బట్టీలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుకలు తయారు చేసే బట్టీల నిర్వహకులు ట్రేడ్ లైసెన్స్,వ్యాపార పన్ను కట్టాల్సి ఉంటుంది. ఆ పై తయారు చేసిన ఇటుకలను కాల్చేందుకు పొగా కాలుష్య అధికారుల అనుమతి పొందాలి. గ్రామపంచాయతీతో పాటు,రెవెన్యూ, ఇరిగేషన్, భూగర్భ,అటవీశాఖ అనుమతి పొందాల్సి ఉంటుంది. అయితే ఇటుక బట్టీల నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా ఇటిక బట్టిల నిర్వహణ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటుక బట్టి వ్యాపారులు వ్యవసాయ భూమిని తీసుకొని ఈ వ్యాపారం కొనసాగిస్తున్నారు.వ్యవసాయ భూములను ఇటుక బట్టలుగా మార్చడంతో పక్కకు ఉన్న పంట పొలాల్లో కాలుష్యం ద్వారా సరిగ్గా పంట పడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్న.అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని రైతులు మొరపెట్టుకుంటున్నారు.ఇటుకలను తయారీ చేయడానికి ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి కార్మికులను తీసుకువస్తుంటారు.అనుమతులు లేకుండానే ఏర్పాట్లు చేశారు. మామూలు మత్తులో సంబంధిత అధికారులు.ఇటుక బట్టి నిర్వాహకులు ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా యదేచ్ఛగా నడుపుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల్లోనూ బట్టీలు నిర్వహిస్తున్నారు.వ్యవసాయ భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే నాలా సుంకం చెల్లించాలి. నాలా సుంకం చెల్లించకుండానే వ్యాపారం చేస్తున్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తూ ఇటుకల తయారీకి వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# బ్రహ్మోత్సవాలలో చివరి రోజు స్వామివారికి పుష్కర స్నానం!



**(ప్రజా జ్యోతి) ఆర్ సి, మార్చ్ 09 బీర్కూర్.** బీర్కూరు మండలం శివారులోని (తిమ్మాపూర్ ) తెలంగాణ తిరుమల దేవస్థానము నందు జరుగుతున్న శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు చివరిరోజు సందర్భంగా శ్రీవారు పుష్కరీలో చక్రస్నానం కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి, పోచారం శంభు రెడ్డి , శ్రీ పోచారం సురేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. స్వామి వారిని పుష్కరీ లో చక్ర స్నానం అనంతరం శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి పుష్కరీ లో దిగి స్నానం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భారీ ఎత్తున భక్తులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.

# నాటి కంటే నేడే అవినీతి పెరిగిందా?





**రాజంపేట, మార్చి 9 (ప్రజా జ్యోతి)** రైతుల భూ సమస్యలు, పహాణీ మార్పులు, పట్టాదారు పాసుపుస్తకాలు, భూ హక్కుల సమస్యలు గతంలో గ్రామస్థాయిలోనే పరిష్కారం పొందే వీలుండేది. అయితే, గత ప్రభుత్వం గ్రామ రెవిన్యూ అధికారుల (వీఆర్వో) వ్యవస్థను రద్దు చేయడంతో, రైతులు తమ భూమి సంబంధిత పనులకు మీసేవా కేంద్రాలు, రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారుల అవినీతి %–% రైతులకు మిగిలిన కష్టం రెవిన్యూ వ్యవస్థలో అవినీతి ఉందని చెప్పి, వ్యవస్థనే తొలగించడం వల్ల రైతులకు మరింత సమస్యగా మారింది. గ్రామ స్థాయిలోనే పరిష్కారమయ్యే భూ సమస్యలు, ఇప్పుడు నెలలు, సంవత్సరాల పాటు పెండింగ్‌లో పడుతున్నాయి. రెవిన్యూ కార్యాలయాల్లో ఫైలులు కదలాలంటే లంచాలు తప్పనిసరి అయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు. "వీఆర్వో ఉన్నపుడు కనీసం మన సమస్య చెప్పుకునే వాడు ఉండేవాడు. ఇప్పుడు ఎవరిని కలవాలో కూడా అర్థం కావడం లేదు." ధరణి %–% అవినీతికి కేరాఫ్‌గా మారిందా? గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ రైతులకు మేలు చేస్తుందనుకున్నా, అవినీతికి వేదికగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూమి వివరాలు సరిచేయడానికి, హక్కుల మార్పులకు, ల్యాండ్ ఎంట్రీల కోసం అధికారులు భారీగా లంచాలు తీసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం %–% పాత వ్యవస్థ తిరిగి వస్తుందా? ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం గ్రామ రెవిన్యూ వ్యవస్థను తిరిగి తీసుకురావాలని సంకేతాలు ఇవ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వ్యవస్థను పూర్తిగా తొలగించకుండా, అందులో ఉన్న అవినీతిని రూపుమాపే చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజలు సూచిస్తున్నారు. "గ్రామ స్థాయిలో సంప్రదించడానికి వీఆర్వో లేకపోవడంతో రైతులు గంటలు, రోజులు రెవిన్యూ కార్యాలయాల ఎదుట నిరీక్షించాల్సిన పరిస్థితి. వ్యవస్థను సరిచేసి, సమర్థంగా పనిచేసేలా చేయాలి." రాజంపేట రెవిన్యూ అధికారి ప్రభుత్వం ఏం చేయాలి?

□ రెవిన్యూ వ్యవస్థలో అవినీతిని అరికట్టే చర్యలు తీసుకోవాలి.

□ రైతులకు గ్రామస్థాయిలోనే భూ సంబంధిత సేవలు అందేలా కార్యాచరణ రూపొందించాలి.

□ ధరణి పోర్టల్ లోపాలను సవరించి, అవినీతికి అడ్డుకట్ట వేయాలి. ప్రజల అభిప్రాయం మేరకు, గ్రామ రెవిన్యూ వ్యవస్థను సమర్థంగా తిరిగి అమలు చేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని విశ్లేషకులు సూచిస్తున్నారు. లేకుంటే, అధికారుల అవినీతి మరింత భయానకంగా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి భూమి పూజ చేసిన..

## డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు!



**(ప్రజా జ్యోతి ) బిచ్కుంద, మార్చ్ 09** అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అంబేద్కర్ సంఘ సభ్యులు ఆల్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసయ్య, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా , ఆల్ ఇండియా రాష్ట్ర ఉప అధ్యక్షులు మైసయ్య మాట్లాడుతూ, బిచ్కుంద మండలం సిరిసముందర్ గ్రామంలో అంబేద్కర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామ పెద్దలు సహాయ సాకారంతో, మరియు ప్రవీణ్ పటేల్, హన్మ గౌడ్, రాజు పటేల్, గోవింద్ పటేల్ సుదీర్ కౌర రాజు పటేల్ సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు . రాజ్యాంగ నిర్మాత విగ్రహ ప్రతిష్టన కొరకు మీ వంతు సహకారం అందించినందుకు మాకు ఎంతగానో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణం కోసం చేసుకోవడం ఎంతగానో అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు, డివిజన్ నాయకులు మన్నె చిన్న సాయిలు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ సాయిలు, బిచ్కుంద మండల దళిత సంఘ నాయకులు పరశురాం, శ్రీనివాస్, వినోద్ టీచర్, సంతోష్,



గైని రాములు, ఓంకార్, నాగభూషణం, మైత్రి సాయిలు, లక్ష్మణ్, పరమేష్, శివయ్య, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**నాగిరెడ్డిపేట్,మార్చి9(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలం లోని పోచారం గ్రామానికి చెందిన కలాలి రామవ్వకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజురైనా 50 వేల రూపాయల చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి బాధితుడికి అందజేశారు.అలాగే నిరుడి సంకీర్తన కు కళ్యాణ లక్ష్మి ద్వారా మంజురైనా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కిరణ్ కుమార్,సీనియర్ నాయకులు రమేష్ ,నర్సాగౌడ్ ,ఆసిఫ్ దాసు ,కర్రోళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు వ్యక్తి ఆత్మయాత్యయత్నం

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి) మార్చి9(ప్రజాజ్యోతి):** పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన పోచారం ప్రాజెక్టు గెస్ట్ హౌస్ వద్ద చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ఉత్తలూరి కిరణ్ ఆదివారం మధ్యాహ్నం పురుగులమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో కానిస్టేబుల్ దక్షిణమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న అతడిని హుటాహుటిన అంబులెన్సు సహాయంతో ప్రథమ చికిత్స నిమిత్తం మెదక్ ప్రభుత్వా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.కుటుంబ కలహాల నేపథ్యంలో కిరణ్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు.



## హెూలీకి స్వాగతం పలుకుతున్న మోదుగు పూలు

**రాజంపేట మార్చి 9 (ప్రజా జ్యోతి)** హెూలీ పండుగకు ఇంకా నాలుగు రోజులు ఉండగానే, ప్రకృతి తనదైన శైలిలో ముందస్తు ఉత్సాహాన్ని అందిస్తోంది. అన్నారం తాండ గ్రామ శివారులో మోదుగు చెట్లు ఎర్రని పుష్పాలతో విరబూసి హెూలీకి స్వాగతం పలుకుతున్నాయి. ఈ చెట్లు నేచురల్ కలర్స్ తయారీకి ఉపయోగపడే మోదుగు పూలను సమృద్ధిగా అందిస్తూ, రసాయనరహిత రంగులతో హెూలీ జరుపుకోవాలని ప్రజలకు సందేశం ఇస్తున్నాయి. ప్రతి ఏడాది ఇదే సమయంలో మోదుగు చెట్లు ఎర్రని తోటగా మారిపోతాయి. ఈ పూలను ఎండబెట్టి పొడి చేసి, సహజ రంగులుగా ఉపయోగించుకోవచ్చు. గ్రామస్థులు, పిల్లలు, యువకులు ఈ ప్రకృతిసిద్ధ రంగులతో పండుగను మరింత ఆనందంగా జరుపుకుంటున్నారు. స్థానిక రైతులు, చెట్టు ప్రేమికులు మాట్లాడుతూ ఇవి సహజసిద్ధమైన రంగులు కలిగిన చెట్లు. మేము ఎప్పుడూ ఈ మోదుగు పూలను ఏరి, హెూలీకి సహజ రంగులు తయారు చేసుకుంటాం. ఇవి చర్మానికి ఎటువంటి హానికరం కలిగించవు," అని తెలిపారు. హెూలీ పండుగ దగ్గరపడుతుండటంతో, ఈ చెట్ల అందాన్ని ఆస్వాదించేందుకు స్థానికులు, పిల్లలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.



## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామారెడ్డి మార్చ్ 9( ప్రజా జ్యోతి)** చిన్ననాటి మిత్రుడు ఇసన్నపల్లి గ్రామానికి చెందిన సిద్ధం బైరయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందడం వల్ల అతని కుటుంబానికి చిన్ననాటి మిత్రులు 10000/- రూపాయిలు ఆర్థిక సాయం చేస్తూ 50 కిలోల బియ్యం మృతుడి కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్,దోమల శ్రీధర్, భూపతి నాగరాజ్, కాముని కృష్ణ, గుర్జాగుంట స్వామి మహేందర్ రామస్వామి, మహేందర్,రవి, రామచంద్రం మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

నాగిరెడ్డిపేట్,మార్చి9(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు.నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లికి గ్రామస్థులు ఆదివారం ఇంటికో బోనం ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు గ్రామ-స్తులు తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకై

# ప్రజలందరూ సహకరించాలి

### దేవునిపల్లి ఎస్సై రాజు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 9.** శాంతిభద్రతల పరిరక్షణకై ప్రజలందరూ సహకరించాలని దేవునిపల్లి ఎస్సై రాజు అన్నారు. దేవనపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ నగర్, గాయత్రి నగర్, దేవనపల్లి, సారంపల్లి లో ఆర్ ఏ ఎఫ్ సిబ్బందితో శాంతి భద్రతల పరిరక్షణకై ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సిఐపి కామారెడ్డి రూరల్ ఆధ్వర్యంలో ఆర్ ఏ ఎఫ్ ఆసిస్టెంట్ కమాండెంట్ వారి సిబ్బంది దేవునిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించరు. శాంతిభద్రతల పరిరక్షణకై ప్రజలందరూ సహకరించాలని ఎల్లవేళలా పోలీసు అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.





# రాజంపేటలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ ఫ్లాగ్ మార్చ్





**రాజంపేట మార్చి 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పోలీస్ సాయుధ బలగాలతో మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, పెద్ద బజార్, గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, ప్రధాన చౌరస్తా, బస్టాండ్ వరకు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్ప రాజ్ మాట్లాడుతూ, ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు, భద్రత పరంగా పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు ఉన్నాయనే నమ్మకాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు, ఆర్ఎస్ఐ సాయి, రాపిడి యాక్షన్ ఫోర్స్ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన!





**(ప్రజా జ్యోతి) 09 మార్చి 2025 బాన్సువాడ.** బాన్సువాడ గ్రామీణ మండలం ,కొల్లూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు. కామారెడ్డి జిల్లా,బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గౌళిగూడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో హనుమత్, శివ, రుక్మిణి విఠలేశ్వర, నంది, నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజ స్థంభ స్థాపన మహెూత్సవం గత మూడు రోజుల నుండి పూజలు, యజ్ఞాలతో కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం శ్రీనివాసరెడ్డి , కాసుల బాలరాజు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బాన్సువాడ ప్రజాప్రతినిధులు,నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.